




ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు చెందిన ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి బుధవారం తిరుపతి నగరంలోని రెండు పోలింగ్ బూత్‌ల్లో రీ పోలింగ్ నిర్వహించిన పోలింగ్ బాక్సులను భద్రపరుస్తున్న సిబ్బంది. పరిశీలిస్తున్న అదనపు ఎన్నికల అధికారి ఎస్. వెంకటేశ్వర్, ట్రైనీ కలెక్టర్ మేఘ స్వరూప్, చిత్తూరు డిఆర్‌ఓ రాజశేఖర్, తిరుపతి ఆర్‌డిఓ కనక నరసారెడ్డి

ఆశల పల్లకిలో...!

- నేడు రాష్ట్ర బడ్జెట్
- 'సహకారం' అందించేనా..!
- 'సంక్షేమం'తోనే సరిపెట్టేనా..
- నీటి ప్రాజెక్టులకు నిధులిచ్చేనా..




ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం గురువారం బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టనుంది. ఓ వైపు జిల్లాల విభజన నేపథ్యంలో జిల్లాకు ప్రత్యేకంగా ఏమైనా ప్రకటిస్తారేమోనన్న ఆశతో జిల్లా ప్రజానీకం ఉంది. మరోవైపు ఎన్నికలకు ముందు ఏడాది బడ్జెట్ కావడంతో సంక్షేమంతోనే సరిపెడతారా..? ఏమైనా 'సహకారం' అందిస్తారా? అన్నది వేచి చూడాల్సిందే. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సాగునీటి ప్రాజెక్టులకు బడ్జెట్ ఊసే లేకుండా పోయింది. టిడిపి అధినేత చంద్రబాబుపై పంతంతో కుప్పానికి హంద్రీనీవా నీటిని తీసుకొస్తామని ప్రకటించిన పెద్దిరెడ్డి ఏ మేరకు నిధులను రప్పిస్తారో మరి. మరోవైపు జగన్మోహన్‌రెడ్డి పాదయాత్రల సందర్భంగా సహకార చక్కెర ఫ్యాక్టరీలను తెరిపిస్తామని, విజయ డెయిరీని పునఃప్రారంభిస్తామని ప్రగల్భాలు పలికారు. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి ఊసే లేకుండా పోయింది. సహకార చక్కెర ఫ్యాక్టరీల్లో యంత్రాలు తుప్పు పడుతున్నాయి. ప్రభుత్వ చక్కెర ఫ్యాక్టరీలు లేకపోవడంతో చెరకు సాగునే రైతులు ముగించేశారు. అరకొరగా ప్రైవేట్ ఫ్యాక్టరీలకు తోలదామంటే కోట్లల్లో ఇప్పటికే రైతులకు బకాయిలున్నాయి. 30వేల ఎకరాల్లో సాగయ్యే చెరకు పంట నేడు ఏడువేల ఎకరాలకే పరిమితమయ్యింది. అవ్వ బువ్వ పెట్టా పెట్టదు, తిననివ్వదు అన్న చందంగా సహకార పరిశ్రమలను తెరిపించరు. రైతుల బకాయిలను పాలకులు ఇప్పించరన్న విమర్శలున్నాయి. మరోవైపు తుప్పుపట్టిన యంత్రాలతో ఉన్న విజయ డెయిరీని అప్పనంగా 'అమూల్'కు అప్పగించేశారు. ఇక రైతుల పక్షమని చెప్పే జగన్మోహన్‌రెడ్డి వ్యవసాయానికి, ఉద్యానవనానికి ఏమాత్రం నిధులను కేటాయిస్తారో వేచి చూడాల్సిందే. చెరువుల మరమ్మతుకు నిధుల కేటాయింపు లేదు. ఇక ఉద్యోగ పక్షపాతిగా చెబుతున్నా ఇప్పటివరకూ ఒపిఎస్ ఊసే లేదు. ఉద్యోగులందరికీ సంబంధించిన 'డిఎ' బకాయిలన్నీ పెండింగ్ ఉన్నాయి. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసినా ప్రత్యేకంగా ఒరిగిందేమీ లేదు. ఎటువంటి దారుణ పరిస్థితంటే ఆర్టీసీ ఆస్తులను లీజుకిచ్చి వచ్చే డబ్బులతో బకాయిలను చెల్లించాల్సిన దుస్థితి నెలకొంది. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులను క్రమబద్ధీకరణ చేయలేదు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగి రాష్ట్రంలో వ్యాట్ మరింత భారంగా రాష్ట్ర ప్రజానీకానికి ఉంది. ఈ నేపథ్యంలో పక్క రాష్ట్రాల నుంచి అడ్డదారుల్లో సరుకులు వచ్చే పరిస్థితి. ఈ నేపథ్యంలో వ్యాట్‌పై పునరాలోచన చేస్తారేమో చూడాలి. ఇక గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో రోడ్ల దుస్థితి ఘోరంగా ఉంది. గుంతల్లో రోడ్డెక్కడ ఉందో వెతుక్కునే దుస్థితిలో ఇటీవల యువగళం యువనేత నారా లోకేష్ రోడ్డుపై గుంతలతో సెల్ఫీలను తీసుకున్నారు. జనసేన కార్యకర్తలు రోడ్లపై నిలిచిన వర్షపునీటిలో నాట్లు నాటారు. ఈ నేపథ్యంలో కనీసం కొన్ని రహదారులకైనా నిధులు కేటాయిస్తారేమో చూడాల్సిందే. ఇక బటన్ నొక్కే 'సంక్షేమ' పథకాలకూ అరకొరగానే అప్పటికప్పుడు తడుముకుంటూనే నిధులు వెతుక్కునే పరిస్థితిలో ప్రభుత్వం ఉంది. ఉద్యోగ, ఉపాధ్యాయులకు సైతం ఒకటో తేదీ జీతాలిచ్చే పరిస్థితి లేదు. మరోవైపు ఉపాధి హామీ, భవన నిర్మాణ సంక్షేమ నిధులు పక్కదారి మళ్లాయన్న విమర్శలూ లేకపోలేదు. ఏదిఏమైనా 'అప్పుల పల్లకిలో' ప్రభుత్వం ఉంటే 'ఆశల పల్లకిలో' తిరుపతి జిల్లా ప్రజానీకం ఉంది. అయితే ఎన్నికలకు ముందస్తు బడ్జెట్ కావడంతో ఏమైనా నిధుల కేటాయింపు ఉంటుందా? లేదా? అన్నది వేచి చూడాల్సిందే.

కౌంటింగ్‌కు సర్వం సిద్ధం

– ఎస్వీ సెట్‌లో ఉదయం 8 గంటలకు ప్రారంభం – ప్రక్రియకు 916 మంది సిబ్బంది



కౌంటింగ్‌పై అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి హరినారాయణన్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గ ఎంఎల్‌సి ఎన్నికల కౌంటింగ్ గురువారం నిర్వహించనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి యం.హరినారాయణన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భారత ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ఈనెల 13న ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గ ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలకు సంబంధించి తిరుపతిలోని 229, 233 పోలింగ్ స్టేషన్లలో ఈనెల 15న రీపోలింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 16న గురువారం చిత్తూరు ఆర్‌విఎస్ లా కాలేజ్‌లో ఉపాధ్యాయ ఎంఎల్‌సి, ఇంజనీరింగ్ కళాశాలలో పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ఉదయం 8గంటలకు నిర్వహించడం జరుగుతుందని, అవసరమైన అన్నిఏర్పాట్లు పూర్తిచేయడం జరిగిందని తెలిపారు. ఈమేరకు కౌంటింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణను ఇవ్వడం జరిగిందని తెలిపారు. పట్టభద్రుల ఎంఎల్‌సి కౌంటింగ్ కొరకు 40టేబుల్స్, ఉపాధ్యాయ ఎంఎల్‌సి కౌంటింగ్‌కు 14టేబుల్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈప్రక్రియలో 193మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 551మంది కౌంటింగ్ అసిస్టెంట్లు, 172 మంది మైక్రో అబ్జర్వర్లు మొత్తం 916 మంది సిబ్బంది పాల్గొననున్నట్లు తెలిపారు.

కౌంటింగ్‌ను సమర్థవంతంగా నిర్వహించండి : కలెక్టర్

ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు పట్టభద్రుల ఉపాధ్యాయుల నియోజకవర్గ శాసనమండలి ఓట్ల లెక్కింపు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు కౌంటింగ్ పర్సనల్స్ సిద్ధం కావాలని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ తెలిపారు. బుధవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో రిటర్నింగ్ అధికారి, పట్టభద్రుల సహాయ రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఏఆర్‌ఓ, డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్, ట్రైనీకలెక్టర్ వై.మేఘస్వరూప్‌లతో కలిసి కౌంటింగ్ సిబ్బందితో ఓట్ల లెక్కింపు ప్రక్రియపై రిటైర్డ్ ఏజేసీ, మాస్టర్ ట్రైనీ వీఆర్ చంద్రమౌళి వివరించారు. ఈసందర్భంగా రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ కౌంటింగ్ సిబ్బంది ఎటువంటి పొరపాట్లుకు తావు లేకుండా ఓట్లలెక్కింపు ప్రక్రియపై పూర్తి అవగాహనతో అప్రమత్తంగా నిర్వహించి ప్రక్రియను పూర్తిచేసేలా వ్యవహరించాలని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియలో ఉన్న వారందరికీ అవసరమైన అన్ని కనీస సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎండ తీవ్రత రీత్యా విధులకు కేటాయించిన సిబ్బంది వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని తెలిపారు. సమావేశంలో జడ్పీసీఈఓ ప్రభాకర్‌రెడ్డి, ఆర్డీఓలు రేణుక, శివయ్య, సుజన సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కౌంటింగ్‌కు పటిష్టమైన బందోబస్తు : జిల్లా ఎస్పీ

ఎంఎల్‌సి ఎన్నికల కౌంటింగ్‌కు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసిన్నట్లు జిల్లా ఎస్‌పి రిషాంత్‌రెడ్డి తెలిపారు. బుధవారం కౌటింగ్ ప్రక్రియపై ఎస్పీ అధికార్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. చిత్తూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లా బ్యాలట్ బాక్సులు ఎస్వీసెట్ కాలేజీలో స్ట్రాంగ్ రూమ్‌లో గట్టి బందోబస్తు నడుమ ఉంచామని గురువారం కౌంటింగు ఏర్పాట్లు, లైటింగు, సిసి కెమెరాల పనితీరు, అభ్యర్థులు, ఏజెంట్లు, అధికారుల వాహనాల ఎంట్రీ, పార్కింగ్, తదితరాలపై సమీక్ష చేశారు. పోలీసు బందోబస్తు, భద్రతా ఏర్పాట్లు, తదితర చర్యలపై స్థానిక పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు కౌంటింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా జిల్లా యంత్రాంగంతో కలసి చర్యలు తీసుకోవాలని, కౌంటింగ్ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన భద్రత, పటిష్ట చర్యలు చేపట్టాలని, కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. కౌంటింగు ఫలితాల అనంతరం విజయోత్సవాలు, ర్యాలీలు నిషేధమని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం చిత్తూరు డిఎస్‌పి శ్రీనివాస మూర్తి జిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద బందోబుస్తు విధులకు హాజరైన సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ఎమ్మెల్సీ ఓట్లు ఎలా లెక్కిస్తారు?

- అన్ని బ్యాలెట్ బాక్సుల్లోని ఓట్లను ఒక డ్రమ్ములో కుమ్మరించి వాటిని కలిపేస్తారు. దీనివల్ల ఏ పోలింగ్ స్టేషన్లో ఎవరికి ఎన్ని ఓట్లు వచ్చాయో తెలిసే అవకాశం ఏమాత్రం లేదు.
- అభ్యర్థి గెలుపుకు చెల్లిన ఓట్లలో సగం 1 రావాలి. తొలుత (1) మొదటి ప్రాధాన్యత ఓట్లను ఎవరికి ఎన్ని వచ్చాయో లెక్కిస్తారు. వీటిలోనే చెల్లిన ఓట్లలో సగం ం1 వస్తే ఆ అభ్యర్థిని గెలిచినట్లు ప్రకటిస్తారు. అప్పుడు 2, 3, 4 ఓట్లు లెక్కించాల్సిన అవసరం రాదు.
- మొదటి (1) ఓట్లు ఎవరికీ సగం ం1 రాకపోతే అందరి కంటే తక్కువ మొదటి ఓట్లు వచ్చిన వారిని (ఎలిమినేట్) తొలగిస్తారు. అతని రెండవ (2) ఓట్లను మిగిలినవారికి ఎవరికెన్ని వచ్చాయో లెక్కించి కలుపుతారు. ఇప్పుడు ఏ అభ్యర్థికైనా సగం ం1 వస్తే అతన్ని గెలిచినట్లు ప్రకటిస్తారు. దీంతో ఓట్ల లెక్కింపు ముగుస్తుంది.
- అప్పటికీ సగం ం 1 రాకపోతే ఆ తర్వాత తక్కువ ఓట్లు వచ్చిన వారిని తప్పించి అతని రెండవ (2) ఓట్లను మిగిలినవారికి ఎవరికెన్ని వచ్చాయో లెక్కించి కలుపుతారు. అప్పటికీ ఎవరికీ సగం ం 1 రాకపోతే ఇప్పటికే ఎలిమినేట్ అయిన ఇద్దరి మూడవ (3) ఓట్లు కూడా లెక్కించి పైవారికి కలుపుతారు.
- ఇలా సగం ం1 వచ్చే వరకు క్రింది నుండి తక్కువ ఓట్లు వచ్చిన వారి 2, 3, 4. ఓట్లు ఇలా ఒక క్రమంలో కలుపుకుంటూ పోతారు.
- చివరిదాకా సగం ం1 రాకపోతే ఎలిమినేట్ కాని చివరి అభ్యర్థిని గెలిచినట్లు ప్రకటిస్తారు.
- మనం మొదటి ఓటు వేసిన అభ్యర్థి పోటీ నుంచి ఎలిమినేట్ అయితే మాత్రమే అతని 2, 3, 4 ఓట్లు లెక్కిస్తారు. కాబట్టి అతనికి వచ్చే నష్టం ఏమీ వుండదు.

కౌంటింగ్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జెసి

ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు పట్టభద్రుల, ఉపాధ్యాయుల నియోజకవర్గ శాసన మండలి ఓట్లు లెక్కింపు సందర్భంగా ఎస్‌విసెట్ (ఆర్‌విఎస్) కాలేజ్‌లో ఏర్పాట్లను బుధవారం సాయంత్రం పర్యవేక్షించినట్లు పట్టభద్రుల సహాయ రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, డిఆర్‌ఓ ఎన్.రాజశేఖర్, ట్రైనీకలెక్టర్ వై.మేఘస్వరూప్, చిత్తూరు కుప్పం ఆర్డీఓలు రేణుక, శివయ్య, ట్రైనీడిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి, పూతలపట్టు తహశీల్దార్ విజయభాస్కర్ పాల్గొన్నారు.



కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న జెసి వెంకటేశ్వర్



నేరాల నివారణపై దృష్టి సారించండి

అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్

ప్రజాశక్తి- చౌడేపల్లె: నేరాల నివారణపై మరింత దష్టిసారించాలని అనంతపురం రేంజ్ డిఐజీ రవిప్రకాష్ పోలీసులకు సూచించారు. బుధవారం పుంగనూరు రూరల్ సర్కిల్ పోలీస్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డిఐజి రవిప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో రెండో ప్రముఖ శక్తిక్షేత్రమైన బోయకొండ పరిసర ప్రాంతాల్లో ఆరుబయట మద్యనిషేధం విధిస్తున్నట్లు తెలిపారు. బాలికలకు మాయమాటలు చెప్పి మోసం చేసే వారిపై గట్టినిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఫోక్సో చట్టం కేసులను ప్రత్యేకంగా చూస్తున్నామని, అదే తరహాలో నేరస్తులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. స్టేషన్ల పరిధిలో ఎవరైనా రెండు, మూడు సార్లు కేసులు నమోదైతే ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో పనిచేసేవారిని ఉద్యోగాల నుంచి తొలగిస్తారన్నారు. సైబర్ క్రైమ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, వారికి అవగాహన కల్పించాలన్నారు. నాటుసారా తయారీ, విక్రయాలు, కర్ణాటక మద్యం అక్రమరవాణా, విక్రయాలపై ప్రత్యేకదష్టి సారించాలన్నారు. పోలీసు స్టేషన్లకు వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, నేరస్థులు ఎంతటి వారైనా శిక్షలు పడేలా చూడాలని, తద్వారా పోలీసు వ్యవస్థపై ప్రజలకు మరింత నమ్మకం పెరిగేలా కషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి, పలమనేరు డిఎస్పి సుధాకర్ రెడ్డి, పుంగనూరు రూరల్ సీఐ మధుసూదన్ రెడ్డి, చౌడేపల్లి ఎస్‌ఐ రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

చలో విజయవాడను జయప్రదం చేయండి

అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి షకీలా

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: అంగన్వాడీల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం ఈనెల 20వ తేదీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పిలుపు మేరకు చలో విజయవాడ కార్యక్రమంలో జిల్లాలోని 21ప్రాజెక్టుల నుండీ అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయంతం చేయాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి షకిలా పిలుపునిచ్చారు. ఈమేరకు స్థానిక నాగయ్య కళాక్షేత్రంలో చలో విజయవాడ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కాంచివరం సురేంద్రన్, ఉపాధ్యక్షులు వాడ గంగారాజు, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు సృజని, బుజ్జి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న అంగన్వాడీ యూనియన్ నాయకులు

ఇంటర్ పరీక్ష ప్రారంభం

- 1585 మంది విద్యార్థులు గైర్హాజరు
- సెంటర్ అడ్రస్సు తెలియక తడబాటు
- తొలిరోజు ఇద్దరు డీబార్




పెద్దపంజాణిలో..

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: రాష్ట్ర వ్యాప్తంగా 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు మార్చి 15 నుంచి ప్రారంభమైన విషయం అందరికి విదితమే. మొదటి రోజు బుధవారం ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు, సంస్కతం పరీక్షలు జరిగాయి. మొత్తం రెండు జిల్లాల్లోని 141 సెంటర్లలో జనరల్ కేటగిరిలో 50390 మంది విద్యార్థులకు గానూ 1585 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. మొత్తం 48805 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని, అదేవిధంగా తిరుపతిలో ఇద్దరు విద్యార్థులు డిబార్ అయినట్లు తిరుపతి ఆర్ ఐ వో వి.రమేష్ విలేకరులకు తెలిపారు. ఇదిలా ఉండగా పరీక్షలు రాస్తున్న పిల్లల్లో కంటే తల్లి దండ్రుల్లోనే ఎక్కువ ఆందోళన కనిపించింది. పిల్లల్ని వారే దగ్గరుండి సెంటర్‌కు తీసుకొచ్చి, తీసుకెళ్లడం గమనార్హం. విద్యార్థుల యొక్క హాల్ టికెట్ లో సరైనటువంటి సెంటర్ యొక్క అడ్రస్ లేనందువలన చాలామంది విద్యార్థులు అడ్రస్ తెలియక ఆందోళన చెందారు. దీంతో కొంత గందరగోళం ఏర్పడింది. ఈ విషయం లో ఇంటర్మీడియట్ బోర్డు విఫలమైందని చెప్పొచ్చు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయం మేరకు సీసీ కెమెరాలు, పోలీస్,రెవెన్యూ,ఇంటర్ విద్యాశాఖ అధికారులు,ఇతర అధికారుల సమన్వయంతో ప్రతిష్టాత్మకంగా ప్రశాంత వాతావరణంలో ఇంటర్ మొదటి పరీక్ష జరిగింది.

పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన ఎంపిడిఓ

పెద్దపంజాణి: మండలంలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని, పరీక్షలు సజావుగా జరగడానికి అధికారులు అన్నిచర్యలు చేపట్టారని మండల పరిషత్ అభివద్ధి అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. బుధవారం బట్టందొడ్డి, శ్రీరామాపురం సాయిశ్రీ చైతన్య జూనియర్ కాలేజీలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని ఎంపిడిఓ ఆకస్మికంగా తనిఖీ చేసి పరీక్షలు జరుగుతున్న తీరుపై ఆరా తీశారు. కాలేజీ యాజమాన్యం విద్యార్థులకు కల్పించిన వసతులను పరిశీలించారు. చూసి రాతలు, అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకోవాలని చీఫ్ సూపరింటెండెంట్ వెంకటరమణకు సూచించారు. కాలేజీ ప్రిన్సిపాల్ ప్రమోద్‌కుమార్, డిపార్ట్మెంట్ ఆఫీసర్ కె.రాజా మణిశెట్టి, పంచాయతీ కార్యదర్శి వెంకటరత్నమ్మ, మహిళా పోలీస్ నందిని తదితరులు పాల్గొన్నారు.

నగరి: ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. బుధవారం జరిగిన ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్ష అయిన తెలుగు, సంస్కృతం 981మంది విద్యార్థులకు గాను 957మంది విద్యార్థులు హాజరయ్యారు. గురువారం నుంచి ఇంటర్ రెండో సంవత్సరం పరీక్షలు ప్రారంభం కానుంది. ప్రిన్సిపాళ్లు వెంకటాచలపతి, వెంకట రమణాచార్యులు పరీక్షాకేంద్రాల్లో పూర్తిభద్రతను ఏర్పాటు చేశారు. స్పెషల్ స్క్వాడ్, పోలీసులు కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించారు.



నగరిలో..

ఎవరి ధీమా వారిది...!

నేడే ఎంఎల్‌సి ఎన్నికల కౌంటింగ్
సంక్షేమ పథకాలపైనే వైసిపి ఆశ
ప్రభుత్వ వ్యతిరేక ఓట్లపై టిడిపి నమ్మకం
ప్రజావ్యతిరేక, నిబద్ధతపైన 'పీడీఎఫ్' భరోసా

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తూర్పు రాయలసీమ ఎంఎల్‌సి ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎన్నికల ఫలితాలు మరికొద్ది గంటల్లో వెలువడనున్నాయి. ఎవరి భవితవ్యం ఏంటన్నది ఇప్పటికే బ్యాలెట్ బాక్సుల్లో భద్రంగా ఉంది. గెలుపుపై ఎవరి ధీమా వారిది. సంక్షేమ పథకాలే తమను గెలిపిస్తాయన్న ఆశతో వైసిపి ఉంది. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు తమకే పడి ఉంటాయని టిడిపి నమ్మకం. ప్రజా, ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలు, నిబద్ధతతో తాము చేసిన పోరాటాలే తమను గెలిపిస్తాయని పీడీఎఫ్ అభ్యర్థులు ధీమాతో ఉన్నారు. బిజెపి విషయానికి వస్తే నాలుగో స్థానంలోనూ నిలిచే పరిస్థితి లేదు. పట్టభద్రుల స్థానంలో 22 మంది బరిలో ఉన్నారు. వీరిలో ప్రధానంగా పోటీలో ఉన్నది పీడీఎఫ్ నుంచి మీగడ వెంకటేశ్వర్‌రెడ్డి, వైసిపి నుంచి పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి, టిడిపి నుంచి కంచర్ల శ్రీకాంత్, బిజెపి నుంచి సన్నారెడ్డి దయాకర్‌రెడ్డిలు పోటీలో ఉన్నారు. అలాగే టీచర్ల నియోజకవర్గం నుంచి 8 మంది బరిలో నిలిచారు. పీడీఎఫ్ నుంచి పొక్కిరెడ్డి బాబురెడ్డి, వైసిపి నుంచి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మధ్యనే ప్రధాన పోటీ నెలకొంది. బిజెపి నుంచి బ్రహ్మానందం ఉన్నారు. టిడిపి పీడీఎఫ్‌కే మద్దతు ప్రకటించింది. టీచర్లకు మొదటి ప్రాధాన్యత, పట్టభద్రులకు రెండో ప్రాధాన్యత ఓటు వేయాలని ప్రచారం నిర్వహించింది. వామపక్షాలు సైతం పీడీఎఫ్ అభ్యర్థులకు మద్దతు ప్రకటించి ప్రచారం చేశారు. యుటిఎఫ్, ఎస్‌టియు ఉపాధ్యాయ సంఘాలతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో పనిచేసే వివిధ ఉద్యోగసంఘాలు పీడీఎఫ్‌కే జైకొట్టాయి.

తిరుపతిలో రీపోలింగ్ ప్రశాంతం

ఏజెంట్, మీడియాపై సిఐ ఓవరాక్షన్
చర్య తీసుకోవాలని పిడిఎఫ్ అభ్యర్థి డిమాండ్
రీ పోలింగ్ 46.39 శాతం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుపతిలో పట్టభద్రుల ఎంఎల్‌సి రీ పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకూ 229 పోలింగ్ బూత్ (చిన్న బజారువీధి, గర్ల్స్ హైస్కూల్)లో 49.57 శాతం నమోదయ్యింది. 233 బూత్ (సత్యనారాయణపురం)లో 44.07గా నమోదయ్యింది. రీపోలింగ్ సరాసరి 46.39 శాతంగా ఉంది. మధ్యాహ్నం 2 గంటలకు 229 బూత్‌లో 639 ఓట్లకు గాను కేవలం 205 ఓట్లు మాత్రమే వేశారు. 233 బూత్‌లో 886 ఓట్లు ఉండగా మధ్యాహ్నం 2 గంటలకు 187 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. దొంగ ఓట్లను పూర్తిగా అరికట్టారని చర్చ నడుస్తోంది. చివరి నిమిషంలో వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ పోలీసుల సహకారంతో దొంగ ఓట్లు వేయాలని ప్రయత్నించినా ఎన్నికల అధికారులు ససేమిరా అన్నారు. సత్యనారాయణపురం పోలింగ్ బూత్‌లోకి పీడీఎఫ్ పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్‌రెడ్డి జనరల్ ఏజెంట్‌గా వాడ గంగరాజు వెళుతుండగా సిఐ చంద్రశేఖర్ అడ్డుకుని దురుసుగా మెడ పట్టి తోసేశారు. అయితే 50 అడుగుల దూరంలోనే వైసిపి అభ్యర్థి శ్యాంప్రసాద్‌రెడ్డి, ఎంపి గురుమూర్తి, డిప్యూటీ మేయర్ అభినయ్‌రెడ్డి ఉండొచ్చు, తాను మాత్రం దూరంగా ఉండాలా అని వాడా గంగరాజు మీడియాకు వివరిస్తుండగా సిఐ మరింత దురుసుగా మీడియా పట్ల ప్రవర్తిస్తూ కెమెరా లాక్కునే ప్రయత్నం చేశారు. దీన్ని పట్టభద్రుల ఎంఎల్‌సి అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్‌రెడ్డి ఖండించారు. సిఐను విధుల నుంచి సస్పెండ్ చేయాలని ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. పిడిఎఫ్ నాయకులు కందారపు మురళి సిఐని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లినట్లు మీడియాకు తెలిపారు.

సిఐ చంద్రశేఖర్‌పై చర్యకు డిమాండ్

సత్యనారాయణపురంలో రీపోలింగ్ జరుగుతున్న బూత్ వద్ద విధులు నిర్వహిస్తున్న సిఐ చంద్రశేఖర్ అక్రమాలకు పాల్పడుతున్న అధికార పార్టీ నాయకులను విడిచిపెట్టి, పిడిఎఫ్ అభ్యర్థి జనరల్ ఏజెంట్ గంగరాజు పై దౌర్జన్యానికి పాల్పడటం అన్యాయమని, గంగరాజు పై చేయి చేసుకొని అవమానకరంగా ప్రవర్తించడం దారుణమని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి విమర్శించారు. అధికార పార్టీకి తొత్తులా ప్రవర్తిస్తున్న చంద్రశేఖర్ పై చర్యలకు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశామని, ఆయన వ్యవహార శైలిపై పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్టు ఆ ప్రకటనలో తెలిపారు. అలాగే మీడియా పట్ల దురుసుగా వ్యవహరించిన సిఐ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సిఐపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి

చిత్తూరుఅర్బన్: తిరుపతి రీకౌంటింగ్ సందర్భంగా పిడిఎఫ్ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డి చీఫ్ ఎన్నికల ఏజెంట్ వాడ గంగరాజు పట్ల సిఐ చంద్రశేఖర్‌రెడ్డి దురుసుగా ప్రవర్తించడంపై వాడ గంగారాజు ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్, అలిపిరి సిఐకి ఫిర్యాదు చేశారు. అధికారపార్టీ నేతల ఆగడాలను అడ్డుకోవాల్సిన పోలీసులు పోలింగ్ బూత్‌ల సమీపంలో అధికారపార్టీ నేతల ప్రచారాన్ని ప్రశ్నించిన తనపై అనుచితంగా ప్రవర్తించిన సిఐపై కఠినచర్యలు తీసుకోవాలని కోరారు. తాను పదేపదే పిడిఎఫ్ అభ్యర్థి ప్రధాన ఏజెంట్‌గా ఎన్నికల సరళిని పరిశీలించేందుకు వచ్చానంటూ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జారీచేసిన గుర్తింపు కార్డును చూపుతున్నా పట్టించుకోకుండా అనుచిత వాఖ్యలు చేయడం, బయటకు పొమ్మంటు నెట్టడం పోలీసు వ్యవస్థ సిగ్గుపడేలా ప్రవర్తించిన సిఐపై చర్యలు తీసుకొవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

పిడిఎఫ్ ఏజెంట్‌పై పోలీసుల దాడి అమానుషం

నగరి: తిరుపతి జిల్లాలో రీపోలింగ్ సందర్భంగా పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వర్‌రెడ్డి జనరల్ ఏజెంట్ వాడ గంగరాజు పట్ల సిఐ చంద్రశేఖర్ రెడ్డి తీరు అమానుషమని నగిరి కెవిపిఎస్ నాయకులు తంగరాజు, మైలుస్వామి ఓ ప్రకటనలో తెలిపారు. ఎలక్షన్ సరళిని పరిశీలించడానికి పోలింగ్ బూత్‌లో వెళుత్తున్న జనరల్ ఏజెంట్ వాడ గంగరాజును వెళ్లనీకుండా అడ్డుకోవడం దారుణమన్నారు. అధికార పార్టీ నాయకులు అక్కడే ఉన్నప్పటికీ వారి కాకుండా జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి ఇచ్చిన అనుమతి పత్రం చూపుతున్నా గంగరాజు పట్ల దురుసుగా ప్రవర్తించిన సిఐపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ద్రావిడ యూనివర్శిటీలో వర్క్‌షాపు



మాట్లాడుతున్న ప్రొఫెసర్

ప్రజాశక్తి - గుడిపల్లి: స్థానిక ద్రావిడ విశ్వవిద్యాలయం ద్రావిడియన్ అండ్ కాంప్యుటేషనల్ లింగ్విస్టిక్స్ విభాగం ఆధ్వర్యంలో 'భారతీయ భాషలలో తార్కిక ఒప్పందవ్యవస్థ' అనే అంశంపై మూడు రోజుల కార్యశాల (వర్క్‌షాపు)ను భారతీయ భాషా సమితి, విద్యామంత్రిత్వ శాఖ, భారతప్రభుత్వం వారి సౌజన్యంతో బుధవారం రెండవ రోజు ల్వింగిస్టిక్స్ విభాగం సెమినారు హాలులో ప్రారంభించారు. డాక్టర్ వి.పళని సంస్కృత భాషకు తెలుగు భాషకు గల సారూప్యతలను, భాషా భేదాలను, సంస్కృత పలుకుబడి, ఇతర భాషల పదాలను మనం వాడుక తెలుగు భాషలో ఎక్కువగా వినియోగిస్తున్నామని అన్నారు. ఈ వినియోగం వలన తెలుగు భాష ఉనికి వివిధంగా ప్రమాదంలో పడుతున్నది వీటిని ఎలా అధిగమించాలని చాలా సోదాహరణలతో విశేషణాత్మకంగా వివరించారు. అనంతరం తమిళ విశ్వవిద్యాలయం నుండి విచ్చేసిన డాక్టర్ ఎస్ కర్పగం భారతీయ శాస్త్రీయ సంగీతంలోని వివిధ రకాలు వాటిని ఏవి కాలాల్లో ఎవరు ప్రోత్సహించారు, మొత్తం భారతదేశంలో గల సంగీత రకాలు, అవి భారతీయ జీవన విధానంలో ప్రజలతో ఎలా మమేకం అయినవి, భారతీయ కలలను ప్రోత్సహించిన రాజ వంశాలు, సంగీత కళామతల్లికి తమ జీవితాన్ని అంకితం చేసిన ఎందరో వాగ్గేయకారులు, పండితులు వారు చేసిన సేవలను ఉదాహరణలతో వివరించారు. అలాగే ఆయన వద్ద పరిశోధన చేస్తున్న కుమారి రూఖాయిని వారి ఆచార్యులసూచనల మేరకు కొన్ని కీర్తనలకు నత్యరీతులను ప్రదర్శించారు. చర్చాగోష్టిలో డాక్టర్ తారీఖ్ ఖాన్, కేంద్రీయ భారతీయ భాషల సంస్థ, మైసూరు వారు ప్రసంగిస్తూ.. జాతీయ అనువాద మిషన్‌లో భాగంగా ప్రస్తుత కాలాన్ని, రాబోతున్న తరాలకు వివిధరకాల పాఠ్యాంశాలకు సంబంధించిన అనువాదాల ఆవశ్యకతను ఈ అనువాదాల వలన కలిగే ఉపయోగాలను వివరించారు. ఈకార్యశాలను ఎటువంటి ఆటంకాలు లేకుండా ద్రవిడియన్ అండ్ కాంపుటేషనల్ లింగ్విస్టిక్స్ శాఖాధ్యక్షులు ఆచార్య గణేష్ అంబేద్కర్, కోఆర్డినేటర్ ఆచార్య ఎంసి కేశవమూర్తి, డాక్టర్ ప్రసాద్‌నాయక్ నిర్వహించడం పట్ల హర్షం యూనివర్శిటీ అధికారులు వ్యక్తం చేశారు.



వర్క్‌షాపులో పాల్గొన్న విద్యార్థులు, యూనివర్శిటీ అధికారులు, సిబ్బంది

మామిడి తోపులో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి - గంగాధరనెల్లూరు

మండలంలోని గంగిరెడ్డికండిగ గ్రామం వద్ద మామిడి తోపులో చెట్టుకు ఓవ్యక్తి ఆత్మహత్య చేసుకుని మరణించిన సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చింది. యాదమరి మండలం చిన్నిరెడ్డిపల్లె(14 కండిగ) గ్రామానికి చెందిన అంజనేయులురెడ్డి కుమారుడు హేమచంద్రారెడ్డి(46) వారి కుటుంబసభ్యులు వద్ద గంగాధర నెల్లూరు మండలం కలిజవేడు పంచాయతీ గంగిరెడ్డి కండిగ గ్రామంలో బంధువులు ఇంటికి వెళ్ళి వస్తానని చెప్పి ఇంటి నుంచి వచ్చాడని తెలిపారు. హేమచంద్రారెడ్డి గంగిరెడ్డికండ్రిగలోని బంధువులు ఇంటికి వెళ్ళకుండా, ఆ గ్రామానికి సమీపంలోని మామిడి తోపులో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుని మరణించిన విషయాన్ని గ్రామస్తులు బుధవారం మధ్యాహ్నం గుర్తించారు. కాగా మతుడు కొన్నాళ్ళ పాటు తిరుపతిలోని ఓ టీషాప్‌లో పనిచేస్తున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని హేమచంద్రారెడ్డి మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఎఎస్‌ఐ మనోహర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వేలం ద్వారా రూ 5.18 లక్షలు ఆదాయం

ప్రజాశక్తి- కార్వేటినగరం: మేజర్ పంచాయతీ కార్వేటినగరంలో ఆదాయ వనరుల ద్వారా పంచాయతీకి రూ.5,18,500లు ఆదాయం వచ్చినట్లు ఈవో పిఎస్.మణి తెలిపారు. బుధవారం పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ధనంజయవర్మ ఆధ్వర్యంలో పంచాయతీలోని ఆదాయ వనరులకు బహిరంగ వేలం నిర్వహించారు. ఈసందర్భంగా ఈవో మాట్లాడుతూ వారపుసంత ద్వారా రూ.3,88,000లు, దినసరి కూరగాయల మార్కెట్ ద్వారా రూ.56,500లు, ప్రైవేటు బస్టాండు ద్వారా రూ.27 వేలు, జంతు వధశాల ద్వారా రూ.47 వేలు ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు. పంచాయతీలోని ఆదాయ వనరుల ద్వారా వచ్చిన ఆదాయంతో పంచాయతీ అభివద్ధికి వెచ్చించనున్నట్లు తెలిపారు. పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

19న ఉగాది పురస్కారాలు

ప్రజాశక్తి- పలమనేరు: ఈనెల 19వ తేదీ ఆదివారం తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో కళామందిరంలో ఉగాది పురస్కారాల ప్రధానోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు పి.తులసీనాథం నాయుడు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పంచ సహస్రావధాని మేడసాని మోహన్, ప్రముఖ రచయిత భూమన్, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ పూర్వ ఉపకులపతి ఆచార్య కుసుమ కుమారిలు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సేవలందిస్తున్న 25 మందికి ఉగాది పురస్కారాలు, విద్యార్థులకు బహుమతులు అందించనున్నట్లు తెలిపారు.

నేడు వాహనాలు వేలం

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలోని పోలీసు స్టేషన్‌లో పలు కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలకు వేలంపాటను గురువారం 16వ తేదీన నిర్వహిస్తున్నట్లు కార్వేటినగరం సిఐ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల పోలీసుస్టేషన్ పరిధిలో పలురకాల కేసులలో సీజ్ చేసిన వాహనాలకు వేలంపాట నిర్వహిస్తున్నామని, ఆసక్తి ఉన్న వారు ప్రభుత్వ షరతులు మేరకు వేలంలో పాల్గొనవచ్చు అని తెలిపారు.

17 లోపు ఈక్రాప్ నమోదు చేసుకోండి

ప్రజాశక్తి- పెద్దపంజాణి: రానున్న రబీ సీజన్లో అన్ని పంచాయతీల్లోని రైతు భరోసా కేంద్రం పరిధిలో పంట నమోదు చేసుకొన్న రైతుల పంట వివరాలను గ్రామ పంచాయతీ నోటీస్ బోర్డులో రైతుల సందర్శన కోసం ప్రదర్శించిచడం జరిగిందనిసచివాలయ కోగిలేరు సిరికల్చర్ అసిస్టెంట్ నరేష్ తెలిపారు. రైతులందరూ వారివారి వివరాలను పరిశీలించి ఏవైనా కరెక్షన్స్ ఉంటే రైతు భరోసా కేంద్రంలో సంప్రదించాలని, సరైన వివరాలను ఆన్లైన్లో సరిచేసి తరువాత ఫైనల్ లిస్టను రైతుల సందర్శన కోసం ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఈనెల 17వ తేదీ లోపు పంట నమోదు చేసుకొని రైతులకు కూడా తమ పండించిన పంటలను ఈక్రాప్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. రైతులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వైభవంగా గంగ జాతర

ప్రజాశక్తి- కార్వేటినగరం: మండల పరిధిలోని ఆర్కేవీబీ పేట గ్రామంలో వెలసి ఉన్న నడివీధి గంగమ్మ జాతరను గ్రామస్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళవారం రాత్రి అమ్మవారిని పట్టువస్త్రాలు, సుగంధ భరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేకవాహనంపై ప్రతిష్టించి మంగళ వాయిద్యాలు, బాణా సంచాలు పేల్చి గ్రామవీధుల్లో వైభవంగా ఊరేగించారు. భక్తులు ఇంటింటా కర్పూర హారతులుపట్టి మొక్కులు తీర్చుకున్నారు. బుధవారం ఉదయం అమ్మవారిని గ్రామనడివీధిలో ప్రతిష్టించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

నేడు పొట్టి శ్రీరాములు 123వ జయంతి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర కోసం ఆమరణ నిరాహార దీక్ష చేస్తూ అసువులు బాసి అమరులైన అమరజీవి పొట్టి శ్రీరాములు 123వ జయంతిని పురస్కరించుకొని గురువారం స్థానిక గంగినేచెరువు వద్ద ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఘనంగా నివాళ్ళు అర్పించనున్నట్లు విగ్రహకమిటీ ఉపాధ్యాక్షులు కట్టమంచి బాలకృష్ణారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కవులు, కళాకారులు, రచయితలు, సాహితీవేత్తలు, సంఘసేవకులు, పట్టణప్రజలు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఆర్టీసీ బస్టాండ్ వేలం మానుకోవాలి

ప్రజాశక్తి- బంగారుపాళ్యం:

మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లీజుకివ్వడం మానుకోవాలని జనసేన నాయకులు ఆవుల శాంతమూర్తి బుధవారం తహశీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని జాతీయ రహదారి పక్కన గల ఆర్టీసీ బస్టాండ్‌ను పలమనేరు డిపోకు చెందిన మేనేజర్ 15 సంవత్సరములకు అద్దె లీజుకు ఇవ్వడం మంచిది కాదని అద్దె లీజుకు ఇవ్వడం వలన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమై వారి స్వాధీనం చేసుకుంటారని ప్రభుత్వ భూములను ప్రభుత్వమే పరిరక్షించాలని అలాకాక ఆర్టీసీకి మంజూరు చేసిన ప్రభుత్వ భూమిని రద్దుచేసి వేరే ఇతర ప్రభుత్వ కార్యకలాపాలకు స్థలాన్ని వాడుకోవాలన్నారు. ఆర్టీసీ మేనేజర్ వేలం ద్వారా టెండర్ వేయడాన్ని ఆపకపోతే పరిస్థితులు ఉదతంగా ఉంటాయన్నారు.

నులిపురుగుల నివారణలో

అందరూ భాగస్వాములు కావాలి

ప్రజాశక్తి - కార్వేటినగరం:

విద్యార్థులందరూ ఆల్బెండ్జోల్ మాత్రలు వేసుకొని నులిపురుగుల నివారణలో భాగస్వాములు కావాలని ఎన్ఎస్ఎస్ యూనిట్, యూత్ రెడ్‌క్రాస్ సెల్‌ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయరెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఎన్ఎస్ఎస్ యూనిట్, ఆర్ఆర్‌సి విభాగాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కార్వేటినగరం వారి సహకారంతో 370మంది విద్యార్థులకు ఆల్బెండ్జోల్ మాత్రలు వేయడం జరిగిందని అన్నారు. కళాశాల వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ బాలసుబ్రహ్మణ్యం ఆచారి, మనిగండన్, రాజశేఖర్, కార్తీక్, విష్ణుప్రియ, ఉపాధ్యాయులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి- బైరెడ్డిపల్లి:

మండలంలోని కడపనత్తం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మేజర్ సందీప్ ఉన్నికృష్ణన్ (అశోకచక్ర) జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయనకు ఘన నివాళులు అర్పించారు. 2008లో జరిగిన ముంబాయి దాడుల్లో తీవ్రవాదులను అంతమొందించడంలో సాహసం చూపడం విశేషమని, ఆయన సేవలు మరువరానివని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నందగోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు, పిడి చిరంజీవి, ఎన్‌సిసి క్యాడేట్లీ నివాళులు సమర్పించారు.

అంగన్వాడీ కేంద్రానికి ఫ్యాన్ వితరణ



ప్రజాశక్తి- చౌడేపల్లె: మండలంలోని చిట్రెడ్డిపల్లె అంగన్వాడీ కేంద్రం కార్యకర్త నాగరత్నమ్మ ఆధ్వర్యంలో బుధవారం చిన్నారి నోషితకష్ణ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా పిల్లల మధ్య కేక్ కట్‌చేసి చిన్నారికి శుభాకాంక్షలు తెలపడంతోపాటు పిల్లందరికీ కేక్, చాకెట్లు పంచిపెట్టారు. అనంతరం నోషితకష్ణ తల్లి తేజస్విని వేసవిని దష్టిలో ఉంచుకొని అంగన్వాడీ కేంద్రానికి ఫ్యాన్‌ను వితరణగా అందజేశారు. కార్యక్రమంలో అంబేద్కర్ భవన వ్యవస్థాపక అధ్యక్షులు, విశ్రాంతి డీసీసీబీ మేనేజర్ రెడ్డప్ప, కూరపత్తి శ్రీనివాసులు, డీలర్ రాధా పాల్గొన్నారు.

3-5 తేదీల్లో శ్రీవారి సాలకట్ల వసంతోత్సవాలు

ప్రజాశక్తి- తిరుమల : తిరుమల శ్రీవారి ఆలయంలో ఏప్రిల్ 3 నుండి 5వ తేదీ వరకు మూడు రోజులపాటు సాలకట్ల వసంతోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ప్రతి సంవత్సరం చైత్రశుద్ధ పౌర్ణమికి ముగిసేటట్లుగా ఈ ఉత్సవాలు మూడు రోజులపాటు నిర్వహించడం ఆనవాయితీ. ఏప్రిల్ 3వ తేదీన ఉదయం 7 గంటలకు శ్రీదేవి భూదేవి సమేతంగా శ్రీ మలయప్ప స్వామివారు నాలుగు మాడవీధులలో ఊరేగుతారు. అనంతరం వసంతోత్సవ మండపానికి వేంచేపు చేశారు. ఇక్కడ వసంతోత్సవ అభిషేక నివేదనలు పూర్తయిన అనంతరం తిరిగి ఆలయానికి చేరుకుంటారు. ప్రతి రోజు సాయంత్రం 6 నుండి 6.30 గంటల వరకు ఆస్థానం ఘనంగా నిర్వహిస్తారు. వసంత ఋతువులో శ్రీ మలయప్పస్వామివారికి జరిగే ఈ ఉత్సవానికి 'వసంతోత్సవ'మని పేరు ఏర్పడింది. ఈ క్రతువులో సుగంధ పుష్పాలను స్వామికి సమర్పించటమే కాక వివిధ ఫలాలను నివేదించడం ఈ వసంతోత్సవంలో ప్రధాన ప్రక్రియ. ఈ నేపథ్యంలో కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దు చేసింది.

ఒలంపియాడ్‌లో సుజనశ్రీకి రాష్ట్రస్థాయి గుర్తింపు

ప్రజాశక్తి-పీలేరు: పీలేరుకు చెందిన బండి సజనశ్రీకి ఒలంపియాడ్‌లో రాష్ట్రస్థాయి ర్యాంక్ లభించింది. పీలేరు 'ప్రజాశక్తి' డివిజన్ ఇన్‌ఛార్జిగా పనిచేస్తున్న బండి రామచంద్ర రెండవ కుమార్తె చిత్తూరు జిల్లా, బైరెడ్డిపల్లి మండలం, కమనపల్లి ఆంధ్రప్రదేశ్ బాలికల గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. 2022 సంవత్సరానికి మంగళగిరిలోని ఏపీ ఏఎంటి నిర్వహించిన ఒలింపియాడ్ పరీక్షల్లో తాను రాష్ట్ర స్థాయి 7వ ర్యాంకు సాధించింది. దీంతో గుంటూరు, ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలోని అబ్దుల్ కలాం ఆడిటోరియంలో బుధవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఏపిఏఎంటి ప్రెసిడెంట్ శ్రీనాథ్ చేతులు మీదుగా సుజనశ్రీ ప్రశంసాపత్రం అందుకుంది.

'మా బిడ్డను కాపాడండి'

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: మూర్ఛ, శ్వాసకొస వ్యాధితో బాధపడుతున్న రెండు సంవత్సరాల తమ బిడ్డకు ఆసుపత్రులో మెరుగైన వైద్యం అందించేందుకు దాతలు ముందుకొచ్చి ఆదుకోవాలని యాదమరి మండలం కీనాటంపల్లి దళితవాడకు చెందిన శివకుమార్, ఝాన్సీలు వేడుకున్నారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మీడియాను ఆశ్రయించి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. యాదమరి మండలం కీనాటంపల్లి దళితవాడకు చెందిన శివకుమార్, ఝాన్సీలు బెంగళూరులో కూలిపనులు చేసుకుంటూ జీవించేవారు. వీరికి మొదటికాన్పులో ఆడబిడ్డ పుట్టడంతో సంతోషపడ్డారు. బిడ్డపుట్టిన ఆరునెలలకు రెండవ టీకాను బెంగుళూరులో వేయించారు. టీకా వికటించడంతో విపరీతమైన జ్వరంతో పాటు మూర్ఛ వచ్చింది. బెంగుళూరు రైబో చిన్నపిల్లల ఆసుపత్రిలో చికిత్స చేయిస్తోండగా శ్వాసపీల్చడం ఇబ్బందికరంగా మారింది. దీంతో వైద్యులు వెంటిలేటర్ సహాయంతో చిన్నారి ప్రాణాలను కాపాడగలిగారు. అయితే చిన్నారి తరచూ ఇలాగే ఇబ్బంది పడుతుండడంతో కూలినాలీ చేసి సంపాదించిన డబ్బుతో చిన్నారికి చికిత్స చేయించారు. ఇప్పటివరకు ఆసుపత్రిలో రూ.11లక్షలు ఖర్చు చేశారు. మెరుగైన వైద్యం చేయించడానికి ఆర్థికస్థోమత లేకపోవడంతో దాతలు ముందుకు వచ్చి తన బిడ్డ ప్రాణాలను కాపాడాలని వారు వేడుకున్నారు. దాతలు సహాయం చేయాలనుకున్న వారు వి.శివకుమార్ యూనియన్ బ్యాంక్ యాదమరి అకౌంట్ నెంబర్ 42330 2010078896, ఫోన్ పే, గూగుల్ పే 8197753717కు ఆర్థికసాయం చేయాల్సిందిగా వేడుకున్నారు.



చిన్నారితో పాటు మీడియాను ఆశ్రయించిన తల్లిదండ్రులు

పారిశుధ్య కార్మికులకు ఉచిత వైద్యపరీక్షలు



ఉచిత వైద్యశిబిరాన్ని పరిశీలిస్తున్న నగర కమిషనర్ డాక్టర్ అరుణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: నగరపాలక సంస్థలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికుల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని నగర మేయర్ ఎస్.అముద, కమిషనర్ డాక్టర్ జె.అరుణ చెప్పారు. నగరపాలక సంస్థ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులకు బుధవారం ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. వైద్యశిబిరంలో సీఎంసీ ఆసుపత్రి వైద్యులు కార్మికులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా మేయర్, కమిషనర్, డిప్యూటీ మేయర్లు చంద్రశేఖర్, రాజేష్ కుమార్‌రెడ్డి సందర్శించారు. కార్మికులకు అవసరమైన అన్ని వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ అరుణ మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో నగరపాలక పారిశుధ్య కార్మికులు పాత్ర ఎనలేనిదని అన్నారు. క్లిష్టపరిస్థితుల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికుల సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణకు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో అన్నిచర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. క్రమం తప్పకుండా వైద్యశిబిరాలు నిర్వహిస్తామన్నారు. సీఎంసీ వైద్యుల ఆధ్వర్యంలో జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, గైనిక్, డెంటల్, ఈఎన్టీ, ఆప్తమాలజీ విభాగాల్లో వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు చెప్పారు. వైద్యశిబిరంలో 320 మంది వైద్యపరీక్షలు చేయించుకున్నారు. వైద్యపరీక్షలు అనంతరం వీరికి అవసరమైన మాత్రలు, టానిక్‌లు అందించడం జరిగింది. కార్యక్రమంలో ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

ప్రజాశక్తి- పులిచెర్ల: జాతీయ ఉపాధి హామీ చట్టం పనులు మరింత వేగవంతం చేయాలని ఎంపీడీఓ సుగుణమ్మ తెలిపారు. బుధవారం మండలంలోని దేవలంపేట పంచాయతీలో జరుగుతున్న ఉపాధి పనులను ఎంపీడీఓ తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి పనుల్లో భాగంగా ఫారంపాండ్, సప్లై ఛానెల్, కుంటలు, చెరువుల అభివద్ధి తదితర పనులకు మొదటిప్రాధాన్యత ఇస్తామన్నారు. కూలీలకు పని కల్పిస్తూ వ్యవసాయ రంగం అభివద్ధికి తోడ్పాటు అందించడమే పథకం ముఖ్య ఉద్యేశమన్నారు. కూలీలకు పనిదినాలు కల్పించి కూలీల సంఖ్య పెంచాలన్నారు. పనుల్లో అలసత్వం వద్దని, పనులను పారదర్శకంగా చేపట్టేందుకు సిబ్బంది కషిచేయాలని సూచించారు. ఎంపిడిఓ వెంట జేఈ కష్ణ, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ సుగుణమ్మ

ఏడీ శ్రీనివాస్‌కు ఘన సన్మానం

ప్రజాశక్తి- నగరి

నింద్ర మండల కేంద్రంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఏపీ నిరుద్యోగ వికలాంగుల సంఘాల జేఏసీ చిత్తూరు జిల్లా గౌరవాధ్యక్షులు ఉమాపతి పిళ్ళై ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నంది అవార్డు గ్రహీతల సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉమ్మడి చిత్తూరు జిల్లా వికలాంగుల సంక్షేమశాఖ ఏడీ శ్రీనివాస్‌ని ఏపీ నిరుద్యోగ వికలాంగుల సంఘాల జేఏసీ జిల్లా సహాయకార్యదర్శి టిఎం.కేశవన్, నగరి మున్సిపాలిటీ కార్యక్రమంలో ఏపీ నిరుద్యోగ వికలాంగుల సంఘం అధ్యక్షులు కొణతం చంద్రశేఖర్‌ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. చిత్తూరు మురళి, తిరుపతి సుబ్రహ్మణ్యం, తిరుపతి శివకుమారి, చిత్తూరు చెంచులక్ష్మి విజయపురం మండలం చెందిన రఘుపతి, పాల్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న సభ్యులందరికీ వారు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.



చిత్తూరు జిల్లా వికలాంగుల సంక్షేమ శాఖ ఏడీ శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న దృశ్యం

పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

డీవైఈవో చంద్రశేఖర్

ప్రజాశక్తి- పాలసముద్రం:

ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలో వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ఉపాధ్యాయులు కషి చేయాలని డీవైఈవో చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం అరుణోదయ ఇంగ్లీష్ మీడియం స్కూల్, ఆముదాల, సముద్రం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శించారు. పాలసముద్రం ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో ఉపాధ్యాయులతో ఆయన మాట్లాడుతూ 10వ తరగతి పబ్లిక్‌పరీక్షలో దగ్గర పడుతున్నది, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకశ్రద్ధ పెట్టి పబ్లిక్ పరీక్షలో 100శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు కషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం జగనన్న గోరుముద్ద బతకంలో వేస్తున్న మధ్యాహ్న భోజనం నిబంధన మేరకు మెనూప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు చేసిన మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఆయన వెంట ఎంఈఓ రాజేంద్రప్రసాద్ ఉన్నారు.

